

## మహానందిలో హైకోర్టు జడ్జి

మహానంది: కర్ణాటక హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ జి. బసవరాజ, కుటుంబ సభ్యులు శనివారం మహానందికి వచ్చారు. వారికి అధికారులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు.



## మద్యం షాపుల మూసివేత

కొత్తపల్లి: ఎన్నికల నేపథ్యంలో ప్రభుత్వ మద్యం దుకాణాలను అధికారులు శనివారం సాయంత్రం మూసివేశారు. మే 13న పోలింగ్ ప్రక్రియ పూర్తయిన తర్వాత ఇవి తెరచుకోనున్నాయి.



## మద్యం పట్టివేత

అక్రమంగా తరలిస్తున్న మద్యాన్ని సెబ్ పోలీసులు పట్టుకున్నారు. ఆలూరులో ఇద్దరు వ్యక్తులను అరెస్ట్ చేశారు. కర్నూలులో 144 మద్యం బాటిళ్లను సీజ్ చేశారు. 8లో▸

## న్యూస్‌రీల్

### ఎన్నికల నిబంధనలు పాటించండి

● జిల్లా ఎన్నికల అధికారి శ్రీనివాసులు



అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్

నంద్యాల: పోలింగ్‌కు ముందు 48 గంటల ఎంతో కీలక సమయమని, నోడల్ అధికారులు ఎన్నికల నిబంధనలు పాటిస్తూ అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి శ్రీనివాసులు ఆదేశించారు. శనివారం ఆయన కలెక్టరేట్‌లోని తన చాంబర్‌లో అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలింగ్ చివరి దశకు చేరుకున్న నేపథ్యంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా నోడల్ అధికారులు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఓటర్లను ప్రభావితం చేసే నగదు, మద్యం, ఇతర వస్తువుల పంపిణీపై ఎఫ్ఎస్‌టీ వీఎస్టీ బృందాలు చురుకుగా పనిచేసి నియంత్రించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. రాత్రివేళ ప్రత్యేక నిఘా పెట్టి, సీ -విజిల్, 1950 ద్వారా వచ్చే ఫిర్యాదులను తక్షణమే పరిష్కరించాలన్నారు. పోలింగ్ కేంద్రాల సమీప ప్రాంతాల్లో రాజకీయ పార్టీలు ఎలాంటి ప్రచార కార్యక్రమాలు చేయకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతి రెండు గంటలకు పోలింగ్ పర్సంటేజీను కలెక్ట్ చేసేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కమ్యూనికేషన్ అధికారులకు సూచించారు. నందికొట్కూరు, ఆత్మకూరు నియోజకవర్గాలలో మోడల్ పోలింగ్ కేంద్రాలను సిద్ధం చేయాలన్నారు.

### ఒక్క రోజు ఆదాయం రూ.4.32 లక్షలు




మద్దిలేటి నరసింహస్వామి

బేతంచెర్ల: ఆర్ఎస్ రంగాపురం శివార్లలో శ్రీలక్ష్మీ గణమద్దిలేటి నరసింహస్వామి పుణ్యక్షేత్రానికి శనివారం భక్తులు తరలివచ్చారు. స్వామి వారికి భక్తులు మొక్కుబడులు చెల్లించారు. వివిధ సేవల ద్వారా భక్తులు స్వామి, అమ్మవార్లను సేవించారు. రూ.4,32,137 ఆదాయం వచ్చినట్లు ఉప కమిషనర్, ఆలయ ఈఓ రామాంజనేయులు, చైర్మన్ రామచంద్రుడు తెలిపారు.

### దేవస్థానం ఉద్యోగులకు తీపికబురు

మహానంది: మహానంది దేవస్థానం ఉద్యోగులకు చెల్లించాల్సిన కరువు భత్యం (డీఏ అరియర్స్) పూర్తిస్థాయిలో చెల్లించినట్లు ఈఓ కాపు చంద్రశేఖర్‌రెడ్డి తెలిపారు. ఈ మేరకు శనివారం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం, దేవదాయశాఖ జారీ చేసిన జీఓలకు అనుగుణంగా కరువు భత్యం బకాయిలు రూ. 12,03,027 చెల్లించామన్నారు. అర్హులైన దేవస్థానం ఉద్యోగుల అకౌంట్లలో జమచేశామని చెప్పారు.

### 14న వార్షిక గంగ పుష్కరోత్సవం



మహానంది: మహానంది క్షేత్రంలో ఈ నెల 14వ తేదీన వార్షిక గంగ పుష్కరోత్సవం నిర్వహిస్తున్నట్లు ఈఓ కాపు చంద్రశేఖర్‌రెడ్డి, వేదపండితులు రవిశంకర అవధాని తెలిపారు. శనివారం వారు మాట్లాడుతూ ప్రతి ఏడాది వైశాఖ శుద్ధసప్తమి రోజు గంగాదేవి స్వయంగా మహానందిలో రుద్రగుండం కోనేరులో స్నానం ఆచరించి పాపాలను పోగొట్టుకున్నారని మహా శివపురాణంలో పేర్కొన్నారన్నారు. అంతటి పవిత్రమైన పుణ్యతీర్థం మహానందిలోని రుద్రగుండం కోనేరు కావ డం ఎంతో విశేషమని అన్నారు. 12 సంవత్సరాల కు ఒకసారి వచ్చే గంగ పుష్కర స్నానం కంటే అధిక రెట్లు పుణ్యఫలం లభిస్తుందని, భక్తులు అవకాశాన్ని వినియోగించుకుని పుష్కరస్నానం చేసి సకల శుభాలను పొందాలని విజ్ఞప్తి చేశారు.

### వేసవి కోర్టు జడ్జీలుగా భూపాల్‌రెడ్డి, సుధ


కర్నూలు (లీగల్) : న్యాయ స్థానాలకు వేసవి సెలవుల నేపథ్యంలో అత్యవసర సివిల్ కేసులు దాఖలు చేసుకునేందుకు రాష్ట్ర హైకోర్టు ఇద్దరు జిల్లా జడ్జీలను వేసవి కోర్టులకు నియమిస్తూ ఆదేశాలు జారీ చేసింది. ఈనెల 13 నుంచి 29వ తేదీ వరకు జిల్లా 7వ అదనపు జడ్జి జి.భూపాల్‌రెడ్డి అత్యవసర కేసులను స్వీకరించి విచారిస్తారు. 30వ తేదీ నుంచి రెండవ అదనపు జిల్లా జడ్జి, పి.జె. సుధ జూన్ 14వ తేదీ వరకు వెకేషన్ జడ్జిగా అత్యవసర సివిల్ కేసులు స్వీకరించి పరిష్కరిస్తారు.

# ఆలోచించండి.. భవితకు ఓటేయండి

నిజమే! మహాత్ముడు చెప్పినట్లు ప్రజాస్వామ్యం పరిఢవిల్లాలంటే, రాజకీయాల్లో విలువలు, విశ్వసనీయత పాదుగొల్పాలంటే, అబద్ధపు హామీలు ఇచ్చి పేద ప్రజలను వంచించిన, వంచించే నేతలకు బుద్ధిచెప్పాలంటే.. ఎన్నికల హామీలను విస్మరించి మోసపు మాటలతో మాయ చేసి ప్రజానీకాన్ని దగా చేసిన వారిపై దండెత్తాలంటే.. మనకు మంచి చేసిన వారికి అండగా నిలవాలంటే యుద్ధం చేయాలి. అవును యుద్ధమే చేయాలి. ఆ యుద్ధంలో 'ఓటు' అనే ఆయుధంతో పోరాడుతావో..'నోటు' అనే వ్యసనంతో మరణిస్తావో నిర్ణయించుకో. యుద్ధంలో వీరుడిలా ఆలోచించు. నీవు కలగన్న ప్రపంచాన్ని ఎవరు అందిస్తారో, నీకు ఎవరు మంచి చేశారో.. చెప్పిన మాటలను ఎవరు మాట తప్పకుండా నెరవేరుస్తారో.. మీ భవిష్యత్తుకు ఎవరు బాట లేస్తారో ఆలోచించు. నిత్యం ప్రజల్లో ఉంటూ, ప్రజా సేవకు తపిస్తూ నిబద్ధత ఉండే నాయకుడికై అన్వేషించు. ఎందుకంటే నీ ఒక్క ఓటు నీ ఊరి గతిని.. నీ జిల్లా రూపురేఖల్ని మారుస్తుంది. ఈ రాష్ట్ర భవిష్యత్తును బాగు చేస్తుంది. పద.. పోలింగ్ బూత్‌కు పద. నీ ఆయుధంతో 'సువర్ణపాలన'కు ఓటెయ్!

– సాక్షి ప్రతినిధి, కర్నూలు!

> 'ప్రజాస్వామ్యం వర్ధిల్లాలంటే ప్రతీ పౌరుడు తన అంతరంగంలో ప్రజాస్వామిక సంస్కారాన్ని అలవరుచుకోవాలి. ప్రజాస్వామ్య సంస్కారం బయట ఎక్కడి నుంచో వచ్చింది కాదు. మనలో నుంచి, మన మనసులో నుంచి వచ్చింది. ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేయాలంటే పౌరులు తమ బాధ్యత తెలుసుకోవాలి. ప్రతి ఒక్కరూ ఓటు హక్కు వినియోగించుకోవాలి"
>
> - మహాత్మాగాంధీ



ఈ దేశంలో కష్టాన్ని నమ్ముకుని ఏళ్ల తరబడి బతుకుతున్నా కష్టాల ఊబిలోనే కూరుకుపోయిన ప్రాంతాలలో ఉమ్మడి కర్నూలు జిల్లా ఒకటి. కష్టం తప్ప ఆర్థిక ఎదుగుదల, పిల్లలకు మంచి చదువు, సరైన వైద్యం, ప్రభుత్వ పాలన, పథకాలు తమ గడపకు చేరకుండా ఏళ్లుగా 'వచ్చమందల'కే అందిన వైనంతో మంత్రాయం, ఆలూరు, ఎమ్మిగనూరు, కోడుమూరు, పత్తికొండతో పాటు కర్నూలు, నంద్యాల జిల్లాలోని ప్రజలు ప్రగతికి దూరమయ్యారు. బైరెడ్డి రాజశేఖరరెడ్డి, గౌరు వెంకటరెడ్డి, భూమా నాగిరెడ్డి, ఇరిగెల రాంపుల్లారెడ్డి, కోట్ల సూర్యప్రకాశ్‌రెడ్డి, కేఈ కృష్ణమూర్తి వారి రాజకీయ ఎదుగుదలకు బడుగులను వాడుకుని 'ఫ్యాక్షన్' భూతంతో పేదలను బలిచేసి వారుమాత్రం ఆర్థికంగా, రాజకీయంగా ఎదిగారు. నేతలు, వారి కుటుంబాలు, బంధువులు తరతరాలు బతికేందుకు సరిపడా ఆస్తుల్ని సంపాదించారు. ప్రజల బతుకులు, అభివృద్ధిని ఊరి పొలిమేర దాటనీయలేదు. మూడుపూటల మూడువేళ్లు నోటిలోకి వెళ్లలేక అర్ధాకలితో బతుకీడ్చే పరిస్థితి. మూటాముల్లె సర్దుకుని చంటిపిల్లలను, వృద్ధులను ఇంటివద్దే వదిలేసి కర్ణాటక, కేరళకు వలసెళ్లే పరిస్థితి. సామాన్యులు వారి కాళ్లకింద చెప్పుల్లా.. చేతిలో వేటకొడవళ్లలానే ఉండాలని ఆలోచించే మనుషులు. ఇలా ఎవరికి వారు స్వలాభం మినహా ప్రజల చింతన లేనిపాలకులు ఉన్నారు. వీరందరి పాలనను ఒక్కసారి ఆలోచించాలి. అలాగే ఈ ఐదేళ్ల ఏంచేశారనేది గుర్తెరగాలి.

### ఎవరు ఏం చేశారని ఒక్కసారి మనసును ప్రశ్నించు!

అధికారంలోకి వచ్చిన వెంటనే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి 'కర్నూలు' అభివృద్ధికి 'న్యాయరాజధాని' ప్రకటించారు. చంద్రబాబు, జిల్లా టీడీపీ నేతలు అడ్డుపడినా లోకాయుక్త, మానవహక్కుల కమిషన్, న్యాయవిశ్వవిద్యాలయం నిర్మించారు. ఎన్ని అడ్డంకులు వచ్చినా నిర్మించి తీరుతామని చెప్పారు. ఆదోని డివిజన్‌లోని ఐదు నియోజకవర్గాల ప్రజల కష్టాలను గుర్తించి ప్రత్యేకంగా 'ఆడా'(ఆదోని ఏరియా డెవలప్‌మెంట్ అథారిటీ)ని ఏర్పాటు చేశారు. ఆదోని, నంద్యాలలో మెడికల్ కాలేజీ నిర్మించారు. నంద్యాలను జిల్లా చేశారు. కర్నూలులో స్టేట్ క్యాన్సర్ ఆస్పత్రిని నిర్మించారు. అనారోగ్యంతో ఏ వ్యక్తి ఊరు దాట కూడదని పల్లెపల్లెనా విలేజ్ క్లినిక్‌లు నిర్మించారు. ఆర్బీకే, సచివాలయంతో సంస్కరణలు తీసుకొచ్చారు. నాడు-నేడుతో బడులు, ఆస్పత్రుల రూపురేఖలు మార్చడంతో పాటు ఇంగ్లిష్ విద్యతో కోటీశ్వరులకే సొంతమైన కార్పొరేట్ విద్యను పేద గడపకు తీసుకొచ్చారు. ప్రతీ కుటుంబం ఆర్థికంగా ఎదగాలని అమ్మఒడి,



### రేపే పోలింగ్

ఈ దఫా ఎన్నికలపై జిల్లా ప్రజలతో పాటు అన్ని వర్గాల్లో ఆసక్తి నెలకొంది. బీజేపీ, టీడీపీ, జనసేన కూటమిగా 'మాయమాటలు'తో వస్తుంటే తాను ఏం చేశానో చెప్పి ఒంటరిగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఓట్లు అభ్యర్థించారు. కూటమి, వైఎస్సార్‌సీపీ.. ఈ రెండు వర్గాల్లో దేనికి ఓటేస్తారో.. మంచేదో, చెడేదో ఓటర్లు నిర్ణయించుకోవాలి. మాయా ప్రపంచమా? మాట ఇస్తే తప్పకుండా ప్రజల కోసం వెన్ను చూపని ధీరత్వ నాయకత్వమా? ఓటర్లే తేల్చుకోవాలి. ఇంటి నుంచి కదిలి.. పోలింగ్ బూత్‌కు వెళ్లి.. తీర్పు ఇవ్వాలి. మీరిచ్చే తీర్పు మీ బిడ్డ భవిష్యత్తు కోసం.. నీ ఇంటి ఆర్థిక స్వావలంబన కోసం.. మీ పల్లె.. మీ మండలం.. మీ జిల్లా.. ఏకంగా రాష్ట్ర భవిష్యత్ కోసం.. వెలుగుల సూరీడికి అండగా నిలువు! నీ భవిష్యత్తులో కాంతిరేఖను కాంక్షించు!!

చేయూత, ఆసరా, చేదోడు, కాపు నేస్తం, నేతన్న నేస్తం.. ఇలా చెప్పుకుంటూ పోతే ఎన్నో పథకాలతో ప్రతీ కుటుంబానికి ఆర్థిక ఆసరా కల్పించి వారి ఎదుగుదలకు తోడ్పడ్డారు. మరోవైపు గత ప్రభుత్వం రైతు రుణమాఫీ నుంచి డ్వాక్రా మహిళల రుణమాఫీ వరకూ, ఇంటికో ఉద్యోగం నుంచి నిరుద్యోగ భృతి వరకూ ప్రతీ హామీని విస్మరించి మోసం చేశారు. ఈ దఫా కూడా మోసం చేసేందుకు ఒకరు? చేయగలిగే హామీలను ఇచ్చి మరొకరు జిల్లాలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు.



### అధినేతల పర్యటనలతో హోరెత్తిన కర్నూలు, నంద్యాల



కర్నూలులో ఇటీవల నిర్వహించిన ఎన్నికల సభలో ప్రజలకు ఫ్యాన్ గుర్తును చూపిస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి

ఎన్నికల ప్రచారాన్ని రెండుపార్టీలు పోటాపోటీగా చేపట్టాయి. వైఎస్ జగన్ బస్సుయాత్ర ద్వారా ఆళ్లగడ్డ, నంద్యాల, పాణ్యం, కోడుమూరు, ఎమ్మిగనూరు, ఆలూరు, పత్తికొండ నియోజకవర్గాల్లో పర్యటించారు. ఎన్నికల ప్రచారంలో కర్నూలులో పర్యటించారు. ప్రతీ సభకు జనం కిక్కిరిశారు. ఎమ్మిగనూరు 'మేమంతా సిద్ధం'సభకు లక్షలకుపైగా తరలివచ్చారు. కర్నూలు జనసంద్రాన్ని తలపించింది. పైగా 'మీకు మంచి జరిగి ఉంటే ఓటెయ్యండి? లేదంటే లేదు?' అని ప్రతీ సభలో జగన్ చెప్పిన మాట ప్రతీ గుండెను తాకింది. దేశరాజకీయ చరిత్రలో ఇంత ధైర్యంగా మంచి చేస్తేనే అండగా ఉండండని ఏ నాయకుడు చెప్పలేదని జనం చర్చించుకున్నారు. వారే 'స్టార్ క్యాంపెయినర్లు'గా మారారు. ఈ సభల విజయంతో చేసిన మంచిని ప్రజలు గుర్తెరిగి తమను మరోసారి ఆశీర్వదించేందుకు సిద్ధంగా ఉన్నారని వైఎస్సార్‌సీపీ భావిస్తోంది. అలాగే టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు కూడా డోన్, నందికొట్కూరు, నంద్యాల, బనగానపల్లి, పాణ్యం, కోడుమూరు, మంత్రాలయం, ఆలూరు నియోజకవర్గాల్లో పర్యటించారు. ఎక్కడా జనస్పందన కన్పించలేదు. లోకేశ్ కూడా నంద్యాలకు వచ్చారు. వెయ్యిమంది కూడా లేకపోవడంతో సభ అట్టర్ ఫ్లాప్ అయింది. దీంతో చంద్రబాబు కూడా శనివారం నంద్యాలకు వచ్చారు. మూడువేల మంది కూడా సభకు రాలేదు. ఇది కూడా అట్టర్‌ఫ్లాప్ అయింది. దీంతో చిర్రెత్తి అదేరోజు నంద్యాల అభ్యర్థి శిల్పారవికి మద్దతు ప్రకటించేందుకు వచ్చిన అల్లుఅర్జున్‌పై చిర్రుబుర్రులాడారు. ఈ జిల్లాలో టీడీపీ పరిస్థితి దారుణంగా ఉందని నివేదికలు ఉండటంతో 14 అసెంబ్లీలో 9 స్థానాల్లో పర్యటించారు. ఒక్క సభ కూడా విజయవంతం కాకపోవడంతో మళ్లీ 2019 ఫలితాలే పునరావృతమవుతాయే ఆందోళనలో టీడీపీ శ్రేణులు ఉన్నారు.



నంద్యాల చంద్రబాబు పర్యటనలో పలుచగా ఉన్న జనం

## దేవుళ్లను మోసం చేసిన ఘనత కోట్లది

- 50 ఏళ్లలో టెంకాయ కొట్టడం తప్ప ఆలయాలను జీర్ణోద్ధరణ చేయలేదు
- వైఎస్సార్‌సీపీ పాలనలో రూ. 100 కోట్లతో ప్రాచీన ఆలయాలకు వైభవం
- డోన్ ఎన్నికల ప్రచార ముగింపు సభలో మంత్రి బుగ్గన





సభలో మాట్లాడుతున్న ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన, హాజరైన ప్రజలు, పార్టీ శ్రేణులు

డోన్: ఎప్పుడు ఎన్నికలు వచ్చినా దేవుళ్లకు టెంకాయలు కొట్టడమే కాని శిథిలావస్థకు చేరిన ఆలయాలను జీర్ణోద్ధరణ చేయాలనే ఆలోచన టీడీపీ అభ్యర్థి కోట్ల సూర్యప్రకాశ్‌రెడ్డి రాలేదని మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి విమర్శించారు. ఎన్నికల ప్రచారానికి శనివారం చివరి రోజు కావడంతో మంత్రి బుగ్గన డోన్ పట్టణంలో రోడ్‌షో నిర్వహించారు. స్థానిక అమ్మ హోటల్ నుంచి పట్టణ పురవీధుల మీదుగా పాత బస్టాండ్ వరకు సాగిన ఎన్నికల ప్రచార ర్యాలీ సాగింది. ఈ సందర్భంగా పాతబస్టాండ్‌లో రాష్ట్ర మీట్ కార్పొరేషన్ చైర్మన్ శ్రీరాములు, గౌడ కార్పొరేషన్ డైరెక్టర్ చిన్నకేశవయ్యగౌడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఎన్నికల ప్రచార ముగింపు సభలో ఆయన మాట్లాడారు. 50 ఏళ్ల రాజకీయ జీవితంలో ఎన్నోసార్లు నియోజకవర్గంలోని మద్దిలేటిస్వామి, గుండాల చెన్నకేశవ స్వామి, ముచ్చట్ల మల్లికార్జున స్వామి, కంబగిరి స్వామి ఆలయాలను ఎన్నికల సందర్భంగా కోట్ల దర్శించుకున్నారన్నారు. అయితే ఈ ఆలయాల పునరుద్ధరణకు కోట్ల కుటుంబం ఎలాంటి చర్యలు తీసుకుందో చెప్పాలని మంత్రి నిలదీశారు. వైఎస్సార్‌సీపీ పాలనలో సుమారు రూ.100 కోట్లతో ఈ ఆలయాలన్నీ పునర్నిర్మించడమే కాక కల్యాణ మండపాలు కూడా నిర్మించామని వెల్లడించారు. రూ.3,500 కోట్లతో నియోజకవర్గ అభివృద్ధికి సమగ్ర ప్రణాళిక రూపొందించి అమలు చేశామన్నారు. చాలా సంవత్సరాల తర్వాత ఇక్కడికి వచ్చి డోన్ తమ అడ్డా అని కోట్ల కుటుంబం ప్రకటించడాన్ని మంత్రి ఎద్దేవా చేశారు. ఫ్యాక్షన్‌లో ప్రాణాలు కోల్పోయిన కుటుంబ సభ్యులకు కోట్ల, కేఈ కుటుంబాలు ఎలాంటి నష్టపరిహారం చెల్లించాయో చెప్పాలన్నారు. రెండు సార్లు ఎంపీగా పనిచేసి ఢిల్లీ పార్లమెంట్‌లో నియోజకవర్గ ప్రజల కోసం ఏ ఒక్కసారైనా నోరు విప్పి మాట్లాడిన చరిత్ర కోట్ల కుటుంబానికి ఉందా అని ఆయన నిలదీశారు. సమావేశంలో ఎంపీపీ రేగటి రాజశేఖర్‌రెడ్డి, జెడ్పీటీసీ బద్దల రాజ్‌కుమార్, మున్సిపల్ చైర్మన్ సప్తశైల రాజేష్, మార్కెట్‌యార్డు మాజీ చైర్మన్ మల్లెంపల్లె రామచంద్రుడు, పార్టీ నంద్యాల జిల్లా బీసీ విభాగం అధ్యక్షులు పోస్టుప్రసాద్, పార్టీ మండల పట్టణ అధ్యక్షులు దొరపల్లె చిరంజీవి, కురుకుంద హరి తదితరులు పాల్గొన్నారు.

## డబ్బు.. డబ్బు.. డబ్బు..!

- ప్రచారం ముగియడంతో డబ్బు పంపిణీలో టీడీపీ నేతలు
- బనగానపల్లెలో ఎంతైనా పంచడానికి సిద్ధమైన బీసీ

సాక్షి, నంద్యాల: ఎన్నికల ప్రచారం ముగిసింది. ప్రలోభాల పర్వం మొదలైంది. తెలుగుదేశం పార్టీ అభ్యర్థులు కేవలం డబ్బులనే నమ్ముకున్నారు. వారి హామీలకు ప్రజల నుంచి స్పందన లేకపోవడంతో డబ్బులతో ఓట్లను కొనుగోలు చేసేందుకు సిద్ధమయ్యారు. జిల్లాలో బనగానపల్లె నియోజకవర్గంలో ఓటర్లకు కాసుల వర్షం కురుస్తోంది. ఒక్కో ఓటుకు ఇప్పటికే రూ. 3 వేల నుంచి రూ. 5 వేల వరకు తెలుగుదేశం నేతలు పంపిణీ చేశారు. గ్రామాల్లో రూ. 2 వేల నుంచి రూ.3 వేల వరకు పంచారు. ఈ నియోజకవర్గంలో వైఎస్సార్‌సీపీకి బలమైన ఓటు బ్యాంకు ఉంది. గత ఎన్నికల్లో కాటసాని రామిరెడ్డి.. టీడీపీ అభ్యర్థి బీసీ జనార్దన్‌రెడ్డిపై సుమారు 13 వేల మెజారిటీతో గెలుపొందారు. ఈ ఐదేళ్లలో నియోజకవర్గంలోని ప్రతి గ్రామ పంచాయతీ రూపురేఖలు మారిపోయాయి. దీంతో పోలింగ్ రోజు ఫ్యాన్ గుర్తు మీద ఓటు వేస్తామని ప్రజలు కుండబద్దలు కొట్టి చెబుతున్నారు. దీంతో ప్రతిపక్ష టీడీపీ నేతకు వణుకు పుట్టుకుంది. డబ్బులు పుష్కలంగా ఉండడంతో ఎంతైనా ఖర్చు పెట్టి గెలవాలని నిర్ణయానికి వచ్చారు. పది ఓట్లు తమకు వేపిస్తే ఓటుకు రూ. పది వేలు చొప్పున ఇస్తామని బేరాలాడుతున్నారు. ఈ క్రమంలో ఓటర్లకు పంపిణీ చేసేందుకు డబ్బులు అందడంతో వాటిని నొక్కేసేందుకు టీడీపీ నాయకుల మధ్య ఘర్షణలు జరుగుతున్నాయి. కొందరికే డబ్బులు పంచాలని ఒక వర్గం వారు.. మిగిలిన వారికి ఇద్దామని మరో వర్గం వారు వాగ్వివాదాలకు దిగుతున్నారు. సాధ్యమైనంత మేర డబ్బులను మిగుల్చుకునేందుకు నేతలు ప్రయత్నిస్తుండడంతో మిగిలిన వర్గం నాయకులు తీవ్ర ఆగ్రహంతో ఊగిపోతున్నారు. వారిలో వారే కొట్లాడుకుంటూ, కేసులు పెట్టుకుంటూ పరువును బజారుకీడ్చుకుంటున్నారు.

### భారీగా మద్యం, చీరల డంప్..

పోలింగ్‌కు కేవలం 24 గంటలు మాత్రమే ఉండడంతో ఓటరును ప్రభావితం చేసేందుకు ఎన్ని మార్గాలుంటే అన్ని మార్గాలను అన్వేషిస్తున్నారు. పురుషులకు మద్యం బాటిళ్లను ఎరగా వేస్తున్నారు. మహిళలకు పంచడానికి చీరలు, ముక్కుపుడకలను సిద్ధం చేసినట్లు సమాచారం.

## చంద్రబాబు సభ అట్టర్ ఫ్లాప్

● ప్రజల నుంచి స్పందన కరువు ● సభలు ఎన్ని పెడుతున్నా పెరగని టీడీపీ గ్రాఫ్
● చంద్రబాబు, లోకేష్, బాలకృష్ణ సభలకు ముఖం చాటేసిన ఓటర్లు



చంద్రబాబు మాట్లాడుతుండగా వెనుదిరిగిన జనం

సాక్షి, నంద్యాల: 2019 ఎన్నికల ఫలితాలు పునరావృతం కానున్నాయా? తెలుగుదేశం పార్టీని ప్రజలు పట్టించుకోవడం లేదా? మద్యం, డబ్బులు, బిర్యానీ ఇచ్చినా వారి సభలకు వెళ్లేందుకు జనం ఇష్ట పడడం లేదా? అంటే అవుననే సమాధానం వస్తోంది. అమలు కాని 600 అబద్ధపు హామీలు ఇచ్చి 2014లో అధికారంలోకి వచ్చిన చంద్రబాబును మళ్లీ నమ్మి మోసపోమని ఓటర్లు చెబుతున్నారు. ఆ పార్టీ నిర్వహించే బహిరంగ సభలకు వచ్చే జనాలే ఇందుకు సాక్ష్యంగా నిలుస్తున్నారు. ఎన్నికల ప్రచారంలో చివరి రోజు శనివారం నంద్యాల పట్టణానికి చంద్రబాబు నాయుడు వచ్చారు. పట్టణంలోని రాజ్ టాకీస్ వద్ద సభ నిర్వహించారు. ఈ సభకు వెయ్యి మంది కూడా రాలేదంటే ఎంత పేలవంగా సాగిందో అర్థం చేసుకోవచ్చు. మరోవైపు చంద్రబాబు ప్రసంగం ప్రారంభంకాగానే వచ్చిన వారిలో సగం మంది వెనుదిరిగారు. గత నాలుగైదు రోజులుగా వాతావరణం కాస్త చల్లబడినా ఓటర్లు మాత్రం సభలో ఉండేందుకు ఇష్టపడకపోవడం గమనార్హం.

### ఫరూక్‌పై బాబు ఫైర్..

షెడ్యూల్ మేరకు శనివారం నంద్యాలలో చంద్రబాబు సభ మధ్యాహ్నం 12.30 గంటలకు ప్రారంభం కావాల్సి ఉంది. అయితే జనాలు లేకపోవడంతో 'కాసేపు ఆగి వెళదాం సార్' అని టీడీపీ అభ్యర్థి ఎన్ఎండీ ఫరూక్ చెప్పడంతో చంద్రబాబు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసినట్లు సమాచారం. మూడు రోజుల ముందుగా నేను వస్తున్నట్లు చెప్పినా సభకు జనసమీకరణ చేయకపోవడంపై మండిపడ్డారు. ముందుగా సమాచారం ఇచ్చినా సభ ఏర్పాటు చేసే విధానం ఇదా.. అని చీవాట్లు పెట్టారు. నాలుగు రోజుల క్రితం నారా లోకేష్ సభ కూడా అట్టర్ ఫ్లాప్ అయ్యింది. రెండు సభలు ఒకదానికి మించి మరొకటి ఫ్లాప్ కావడంతో ఫరూక్‌పై చంద్రబాబు సీరియస్ అయినట్లు తెలిసింది.

### ముస్లిం రిజర్వేషన్లపై క్లారిటీ ఏదీ?

నంద్యాల జిల్లా వ్యాప్తంగా ముస్లిం ఓటర్లు అధిక సంఖ్యలో ఉన్నారు. తాము అధికారంలోకి వస్తే మతపరమైన రిజర్వేషన్లను తొలగిస్తామని బీజేపీ చెబుతూ వస్తోంది. ఇదే అంశంపై చంద్రబాబు స్పష్టత ఇస్తారనుకున్న టీడీపీ శ్రేణులకు నిరాశే ఎదురైంది. సీఏఏ, రిజర్వేషన్లు, ఎన్ఆర్‌సీపై దాటవేత ధోరణితోనే చంద్రబాబు మాట్లాడారు. ఎలాంటి పరిస్థితుల్లోనూ ముస్లింలకు అండగా నిలుస్తామని గట్టిగా చెప్పకపోవడంతో ముస్లింలంతా టీడీపీకి బుద్ధి చెప్పేందుకు సిద్ధమవుతున్నారు.

### అంతర్మథనంలో టీడీపీ నేతలు

జిల్లాలో టీడీపీ పరిస్థితి అగమ్యగోచరంగా ఉంది. ఎన్ని హామీలు ఇస్తున్నా టీడీపీ వైపు ఓటరు ఆకర్షితులవడం లేదు. చంద్రబాబు, లోకేష్, బాలకృష్ణ సభలతో కేడర్‌లో జోష్ వస్తుందని నమ్ముకున్న తెలుగుదేశం అభ్యర్థులకు నిరాశే ఎదురైంది. చంద్రబాబు చెప్పే సొల్లును వినడానికి కేడర్ ఏమాత్రం ఆసక్తి చూపడం లేదు. డబ్బులు, మందు, బిర్యానీ ఇచ్చి జనాలను తరలించినా చంద్రబాబు ప్రసంగం ప్రారంభమైన పది నిమిషాలకే వారంతా తలోదారి వెళుతున్నారు. దీంతో జిల్లా నేతలు అంతర్మథనంలో పడ్డారు. ఏం చేసినా తాము గెలవడం కష్టమనే భావనకు వచ్చారు. చివరగా విచ్చలవిడిగా డబ్బులు పంపిణీ చేయాలనే నిర్ణయానికి రావడం గమనార్హం.

# జనహోరు

ప్రచార పర్వం

చివరి రోజు ప్రచారం ఊరూవాడా హోరెత్తింది. భారీగా తరలివచ్చిన ప్రజలనుద్దేశించి అభ్యర్థులు ఓటు అభ్యర్థించారు. గెలిస్తే ఎలాంటి పనులు చేస్తామో స్పష్టంగా వివరించారు. ఐదేళ్ల పాలనలో జరిగిన అభివృద్ధిని, అర్హతే ప్రామాణికంగా ఇంటింటికీ అందిన సంక్షేమాన్ని వైఎస్సార్‌సీపీ అభ్యర్థులు తమ ప్రసంగాల్లో పేర్కొన్నారు. తమను గెలిపిస్తే ఇంతకంటే మిన్నగా సంక్షేమాన్ని అందిస్తామని, అభివృద్ధిని పరుగులు పెట్టిస్తామని హామీ ఇచ్చారు. అధికార పార్టీ అభ్యర్థుల ప్రచారానికి అన్ని చోట్లా విశేష స్పందన లభించింది. వైఎస్సార్‌సీపీ జెండాలతో కార్యకర్తలు కదంతొక్కారు. ఫ్యాన్ గుర్తును చూపిస్తూ పార్టీ నాయకులు ఓటు వేయాలని కోరారు.

-సాక్షినెట్‌వర్క్



విజయం మనదే.. మంత్రాలయం రాఘవేంద్ర సర్కిల్‌లో అశేష జనవాహినిని ఉద్దేశించి ప్రసంగిస్తున్న ఎమ్మెల్యే వై. బాలనాగిరెడ్డి



సంక్షేమానికి ఓటెత్తండి.. చాగలమర్రి మండలం మద్దూరు రోడ్‌షోలో ప్రజలనుద్దేశించి ప్రసంగిస్తున్న ఆళ్లగడ్డ ఎమ్మెల్యే గంగుల బిజేంద్రారెడ్డి



ఆశీర్వదిస్తే.. మరింత అభివృద్ధి చేస్తా.. ఎమ్మిగనూరు రోడ్‌షోలో మాట్లాడుతున్న వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి బుట్టా రేణుక



మేమంతా మీ వెంటే.. వెలుగోడు పట్టణం వాసవీ కల్యాణమండపంలో శ్రీశైలం ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి , వైఎస్సార్‌సీపీ నేత బుడ్డా శేషారెడ్డికి గజమాల వేసి సంఘీభావం తెలుపుతున్న ఆర్యవైశ్యులు



అండాదండా మీరే.. డోన్ పట్టణంలో నిర్వహించిన ఎన్నికల సభ ముగింపు ర్యాలీలో పూలమాలతో ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డిని సత్కరిస్తున్న అభిమానులు



మంచిని గెలిపించండి.. ఆస్పరి మండలం జొహరాపురంలో ప్రచారం నిర్వహిస్తున్న వైఎస్సార్‌సీపీ ఆలూరు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి బుసినె విరూపాక్షి





విశ్వసనీయతకు పట్టం కట్టండి.. ఆదోని మండలం బసాపురం గ్రామంలో వైఎస్సార్‌సీపీ ప్రచారానికి తరలి వచ్చిన ప్రజలు (ఇన్‌సెట్) ప్రసంగిస్తున్న ఎమ్మెల్యే సాయిప్రసాద్‌రెడ్డి, చిత్రంలో ఎంపీ అభ్యర్థి బీవై రామయ్య





మోసగాళ్లను నమ్మొద్దు.. బనగానపల్లె మండలం యనకండ్ల గ్రామంలో రోడ్‌షోకు హాజరైన జనం (ఇన్‌సెట్) మాట్లాడుతున్న బనగానపల్లె ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి



మాట తప్పం.. మడమ తిప్పం.. కల్లూరు అర్బన్ పరిధిలోని మాధవనగర్ రోడ్‌షోలో ప్రజలకు అభివాదం చేస్తున్న పాణ్యం ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి

## బస్సు కింద నలిగిన మెకానిక్



మృతిచెందిన రమేష్

కర్నూలు : కర్నూలు ఆర్టీసీ డిపో–2లో కాంట్రాక్ట్ పద్ధతిపై అసిస్టెంట్ మెకానిక్‌గా పనిచేస్తున్న పుల్లూరు రమేష్ (43) బస్సు కింద నలిగి మృతిచెందాడు. నంద్యాల జిల్లా నందికొట్కూరు పట్టణానికి చెందిన రమేష్‌కు ఇంకా వివాహం కాలేదు. శనివారం మధ్యాహ్నం 2 డిపోలో బస్సు రిపేర్ చేస్తుండగా ప్రమాదవశాత్తు బస్సు లిఫ్ట్ చేసిన హైడ్రాలిక్ జాక్ జారింది. దీంతో బస్సు రమేష్‌పై పడి నలిగిపోయాడు. అతనిని చికిత్స నిమిత్తం సమీపంలోని ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. వైద్యులు పరీక్షించి అప్పటికే మృతిచెందినట్లు నిర్ధారించారు. డిపోలో బస్సు రిపేర్ చేస్తుండగా హైడ్రాలిక్ జాక్ జారి తన తమ్ముడు చనిపోయినట్లు అన్న పుల్లూరు వెంకట నరసింహులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కర్నూలు నాల్గవ పట్టణ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## రోడ్డు ప్రమాదంలో వృద్ధుడి మృతి



మృతి చెందిన ఏసయ్య

పాణ్యం: కర్నూలు – చిత్తూరు జాతీయ రహదారిపై పాణ్యం సమీపంలో శనివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ వృద్ధుడు దుర్మరణం చెందాడు. ఎస్‌ఐ అశోక్ తెలిపిన వివరాల మేరకు.. మహానంది మండలం గాజులపల్లె గ్రామానికి చెందిన కె. ఏసయ్య (73) షుగర్ వ్యాధితో బాధపడుతున్నారు. కాలుకు తీవ్ర గాయం కావడంతో చికిత్స కోసం హైదరబాద్‌కు వెళ్లి చికిత్స చేయించుకుని తిరుగు ప్రయాణమయ్యారు. శనివారం తెల్లవారుజామున పాణ్యం సమీపంలోని విజయనికేతన్ పాఠశాల వద్ద ముందు వెళ్తున్న మహారాష్ట్రకు చెందిన లారీని ప్రమాదవశాత్తూ వెనుక నుంచి కారు ఢీకొంది. ఈ ఘటనలో కారులో ఉన్న కె. ఏసయ్య, అతని కుమారు డు రాజేంద్రప్రసాద్, విజయ్‌కుమార్‌కు గాయాల య్యాయి. తీవ్రంగా గాయపడిన వీరిని 108లో నంద్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పరీక్షించిన డాక్టర్లు ఏసయ్య మృతిచెందినట్లు నిర్ధారించారు. మృతుడికి భార్య జయమ్మ, ఆరుగురు సంతానం ఉన్నారు. పోలీసులు కేసు నమోదు చేశారు.

## అక్రమంగా తరలిస్తున్న మద్యం పట్టివేత



కర్నూలులో అక్రమంగా తరలిస్తున్న మద్యాన్ని పట్టుకున్న సెబ్ అధికారులు

కర్నూలు: స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో తనిఖీల్లో అక్రమంగా తరలిస్తు న్న మద్యం పట్టుబడింది. సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో కర్నూలు సెబ్ స్టేషన్ సీఐ రాజేంద్రప్రసాద్ ఆధ్వర్యంలో ఎస్‌ఐలు రెహానా బేగం, మారుతీ ప్ర సాద్ తమ సిబ్బందితో శనివారం కల్లూ రు మండలం ఉలిందకొండ వద్ద వాహన తనిఖీలు నిర్వహించారు. కర్నూలు వైపు నుంచి వెల్దుర్తి వైపు వెళ్తున్న రెండు ద్విచక్ర వాహనాలను ఆపి తనిఖీ చేయగా 144 మద్యం బాటిళ్లు బయటపడ్డాయి. వెల్దుర్తి మండలం రామళ్లకోట గ్రామానికి చెందిన కేశవ్ నాయుడు, సీఎం మధు, శ్రీరాముడులను అదుపులోకి తీసుకుని విచారించగా కర్నూలులోని ప్రభుత్వ మద్యం దుకాణాల్లో కొనుగోలు చేసి రామళ్లకోటకు తీసుకువెళ్తున్నట్లు తెలిపారు. దీంతో వారిపై కేసు నమోదు చేసి మద్యంతో పాటు వాహనాలను సీజ్ చేసినట్లు సీఐ రాజేంద్రప్రసాద్ తెలిపారు.

### కర్ణాటక మద్యం స్వాధీనం

ఆలూరు రూరల్: కర్ణాటక రాష్ట్రం నుంచి అక్రమంగా తరలిస్తున్న 9 బాక్సుల మద్యాన్ని స్వాధీనం చేసుకుని ఇద్దరు వ్యక్తులను అరెస్టు చేసినట్లు ఆలూరు సెబ్ సీఐ సోమశేఖర్ తెలిపారు. శనివారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. వచ్చిన సమాచారం మేరకు ఆస్పరి మండలంలోని కర్నూలు–బళ్లారి రహదారిలో ఉన్న రైల్వే గేటు వద్ద వాహన తనిఖీలు చేపట్టామన్నారు. తనిఖీల్లో ఆస్పరి మండలం కైరుప్పల గ్రామానికి చెందిన దశరథ రామయ్య, యువరాజులు బజాజ్ ఆటోలో 9 బాక్సులు కర్ణాటక మద్యం తరలిస్తుండగా స్వాధీనం చేసుకుని వారిని అరెస్టు చేసి ఆటో సీజ్ చేశామని చెప్పారు. నిందితులను కోర్టుకు హాజరుపర్చగా న్యాయమూర్తి రిమాండ్‌కు ఆదేశించినట్లు వెల్లడించారు. తనిఖీల్లో సిబ్బంది శ్రీనివాసులు, నాగరాజు పాల్గొన్నారు.

## ఫ్యాన్ ప్రభంజనం సృష్టించడం ఖాయం

- బడుగు, బలహీన వర్గాలంతా జగనన్న వెంటే
- జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎం. సుభాష్ చంద్రబోస్




సమావేశంలో మాట్లాడుతున్న సుభాష్ చంద్రబోస్

కర్నూలు(అర్బన్): సార్వత్రిక ఎన్నికల్లో రాష్ట్రంలో ఫ్యాన్ ప్రభంజనం సృష్టించడం ఖాయమని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎం సుభాష్ చంద్రబోస్ అన్నారు. శనివారం స్థానిక బీసీ భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బీసీ, ఎస్‌సీ, ఎస్‌టీ, మైనారిటీ తదితర బడుగు, బలహీన వర్గాలంతా వైఎస్ జగన్‌కు మద్దతుగా ఉన్నారన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌తోనే తమకు సామాజిక న్యాయం జరుగుతుందని ఆయా వర్గాల్లో గట్టి నమ్మకం ఉందన్నారు. రాష్ట్రంలోని ప్రతి ఇంటికీ జగనన్న సంక్షేమ పథకాలు అందాయని, ఆయా పథకాల వల్ల లబ్ధి పొందిన వారందరూ తిరిగి ముఖ్యమంత్రిగా జగన్‌ను చేసుకునేందుకు కృతనిశ్చయంతో ఉన్నారన్నారు. నిరుపేద, మధ్య తరగతి వర్గాల ఆశీస్సులతో గత ఎన్నికల కంటే ప్రస్తుత ఎన్నికల్లో అత్యధిక మెజారిటీతో రాష్ట్ర వ్యాప్తంగా వైఎస్సార్‌సీపీ అభ్యర్థులు విజయం సాధించనున్నారన్నారు. చంద్రబాబునాయుడు తన మేనిఫెస్టోలో ప్రకటించిన మోసపూరిత హామీలను ప్రజలెవరు నమ్మే పరిస్థితుల్లో లేరన్నారు. బీజేపీ, జనసేన, టీడీపీతో కూడిన మతోన్మాద కూటమి అభ్యర్థులకు ఓటమి తప్పదని హెచ్చరించారు. చంద్రబాబు కూటమి ఎన్ని కుట్రలు చేసినా, ఈ ఎన్నికల్లో అఖండ విజయం సాధించి జూన్ 4వ తేదీన వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి కావడం ఖాయమన్నారు. ఈ సమావేశంలో వైఎస్సార్‌సీపీ బీసీ విభాగం జిల్లా కార్యదర్శి బత్తుల లక్ష్మికాంతయ్య, కే నాగేశ్వరమ్మ, చంద్రకళాబాయి తదితరులు పాల్గొన్నారు.

## క్లుప్తంగా

### ఓంకారం గర్భాలయంలోకి నాగుపాము



గర్భాలయంలో లింగాన్ని తాకిన నాగుపాము

మహానంది: బండిఆత్మకూరు మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన ఓంకారం గర్భాలయంలోకి నాగుపాము వెళ్లింది. సిద్ధేశ్వరస్వామి లింగాన్ని తాకి చుట్టేయడం ప్రాధాన్యతను సంతరించుకుంది. ప్రదోషకాలంలో ఈ సంఘటన జరగడం విశేషమని ఆలయ అర్చకుడు చక్రపాణి తెలిపారు. గంటలతో శబ్దం చేయగా బయటికి వెళ్లిందని, కోనేరు వైపు నుంచి గర్భాలయంలోకి వచ్చినట్లు చెప్పారు.

### పోలింగ్ సజావుగా సాగేలా ఏర్పాట్లు

కర్నూలు(సెంట్రల్): రేపు పోలింగ్ సజావుగా సాగేందుకు అన్ని రకాల చర్యలు తీసుకోవాలని అధికారులను జిల్లా ఎన్నికల అధికారి/కలెక్టర్ డాక్టర్‌జి.సృజన ఆదేశించారు. రిటరిన్నింగ్, అసిస్టెంట్ రిటర్నింగ్, ఎంపీడీఓలు, నోడల్, సెక్టార్ అధికారులతో శనివారం ఉదయం ఆమె టెలీకాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈవీఎంల ఫస్టు లెవల్ చెకింగ్‌తో పని చేయని వాటిని కమిషనింగ్ చేసి తీసివేశామని, ఈసారి ఈవీఎంల మార్పులు ఉండకపోవచ్చన్నారు. సాంకేతిక సమస్యలు ఉత్పన్నం అయితే రీప్లేస్ చేసుకోవడానికి ఏర్పాట్లు చేసినట్లు చెప్పారు. డిస్పాచ్ సెంటర్ల దగ్గర ఈవీఎం మెషిన్ల డెమాన్‌స్ట్రేషన్‌కు సంబంధించిన కౌంటర్లను ఏర్పాటు చేయాలన్నారు. ప్రతి నియోజకవర్గానికి ముగ్గురు బెల్ ఇంజినీర్లను నియమించామని, ఏమైనా సాంకేతిక సమస్యలు వస్తే 15–20నిమిషాల మధ్యలో వారుపరిష్కరిస్తారన్నారు. కరెంట్‌పోతే వెలుతురు కోసం రీచార్జ్ బ్యాటరీలను అందుబాటులో ఉంచాలన్నారు. ఓటింగ్ శాతాన్ని పెంచడంలో భాగంగా గ్రామాల్లో ఓటు హక్కు వినియోగంపై దండోరాలు వేయించాలన్నారు. ఆర్వోలు, పోలీసులు.. శాంతి భద్రతలపై సమీక్షించుకొని ఓటర్లను భయభ్రాంతులకు గురిచేసే వారిని వెంటనే అరెస్టు చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. టెలీకాన్ఫరెన్స్‌లో ఆర్వోలు నారపురెడ్డి మౌర్య, భార్గవ్‌తేజ, శివ్‌నారాయణ్ శర్మ, ఎం.శేషిరెడ్డి, రామలక్ష్మీ, చిరంజీవి, మురళీ, రాము నాయక్ పాల్గొన్నారు.

### ట్రాఫిక్ పోలీసులకు వేసవి ఉపశమనం

- చలువ అద్దాలు, కూల్ వాటర్ బాటిల్స్, వైట్ హెల్మెట్లను అందజేసిన ఎస్పీ



ఎస్పీ పంపిణీ చేసిన చలువ అద్దాలు, వైట్ హెల్మెట్లతో ట్రాఫిక్ పోలీసులు

కర్నూలు: వేసవిలో ఉపశమనం కలిగించేందుకు ట్రాఫిక్ పోలీసు సిబ్బందికి చలువ అద్దాలు, కూల్ వాటర్ బాటిల్స్, వైట్ హెల్మెట్లను ఎస్పీ కృష్ణకాంత్ అందజేశారు. క్యాంప్ కార్యాలయంలో జరిగిన ఈ పంపిణీ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఎండలు ఎక్కువగా ఉన్నందున ట్రాఫిక్ పోలీసు సిబ్బంది తగిన జాగ్రత్తలు తీసుకుంటూ విధులు నిర్వహించాలని సూచించారు. ట్రాఫిక్ సీఐ గౌతమి, వివిధ హోదాల్లోని ట్రాఫిక్ సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# పోలింగ్ వేళ.. నియమావళి ఇలా..

- సజావుగా ఎన్నికల నిర్వహణకు ఎన్నికల కమిషన్ చర్యలు
- పోలింగ్ రోజు పాటించాల్సిన నియమావళిపై మార్గదర్శకాలు జారీ
- పోలింగ్ స్టేషన్ లోపల, పరిసర ప్రాంతాల్లో పక్కాగా నిబంధన అమలు
- పీఓ, ఏపీఓలు నిష్పక్షపాతంగా వ్యవహరించాలని ఆదేశం

కర్నూలు(సెంట్రల్): సజావుగా ఎన్నికల నిర్వహణకు ఎన్నికల కమిషన్ చర్యలు చేపట్టింది. మరో 24 గంటల్లో పోలింగ్ ప్రారంభం కానున్న నేపథ్యంలో పాటించాల్సిన నియమావళిపై ఎన్నికల కమిషన్ స్పష్టమైన మార్గదర్శకాలు జారీ చేసింది. రాజకీయ పార్టీలు, అభ్యర్థులు ఈ నియమావళిని విధిగా పాటించాలని సూచించింది. అలాగే పీఓ, ఏపీఓలు సైతం నిష్పక్షపాతంగా వ్యవహరించాలని ఆదేశాలు జారీ చేసింది.

➤ పోలింగ్ సమయంలో ఏదైనా వివాదం తలెత్తితే అన్ని పక్షాలతో నిష్పాక్షికంగా, సమానంగా వ్యవహరించాలి. న్యాయాన్ని జరపాలి. కానీ, ఇతర ఏ అధికారి కానీ, ఏ ఒక్క అభ్యర్థి ఎన్నికకు సహాయం చేస్తున్న భావనను కలగనీయకూడదు.

➤ ప్రిసైడింగ్ అధికారి, సహాయ ప్రిసైడింగ్ అధికారి, ఇతర అధికారులు హోదాకు తగ్గ హుందాతనాన్ని, గౌరవనీయమైన ప్రవర్తనను ప్రదర్శించాలి. వృత్తి ధర్మంలో ఉన్న అధికారి చేయకూడని పనులేవీ చేయకూడదు. ఎవరైనా ప్రముఖులు ఓటు వేయటానికి వస్తే, వారితో కరచాలనం చేయటం, ఫొటోలు దిగటం వంటి పనులు చేయకూడదు. ఓటరుతో వ్యవహరించినట్టే, వీఐపీలతో కూడా అలాగే వ్యవహరించాలి.



**ప్రచార నిషేధాలు**

పోలింగ్ స్టేషన్‌కు వందమీటర్ల పరిధిలో ప్రచారం చేయడం చట్ట ప్రకారం నిషిద్ధం. ఎవరైనా ప్రచారం చేస్తుంటే వారిని వారంటు లేకుండా అరెస్టు చేయవచ్చు. ప్రజా ప్రాతినిధ్య చట్టం 1951 లోని 130వ సెక్షన్ ప్రకారం వారిపై హైకోర్టులో కేసు వేయవచ్చు.

**అభ్యర్థుల ఎన్నికల బూత్**

పోలింగ్ స్టేషన్‌కు 200 మీటర్ల దూరంలో అభ్యర్థులు తమ బూత్‌లు ఏర్పాటు చేసుకోవచ్చు. ఆ బూత్‌లలో ఓటర్లు, ఓటర్ల జాబితాలో తమ పేరు గుర్తించేందుకు సహాయం చేయవచ్చు. వారు ఒక టేబుల్, రెండు కుర్చీలను వేసుకుని ఓటర్లకు సహాయం చేయవచ్చు. పెద్ద గొడుగు, లేక టార్పాలిన్లతో డేరా వేసుకోవచ్చు. కానీ ఈ టేబుళ్ల చుట్టూ పెద్ద సంఖ్యలో జనాలు గుమిగూడనీయకూడదు. నిబంధనల ఉల్లంఘన దృష్టికి వస్తే, సెక్టర్ న్యాయమూర్తికి లేదా లా - ఆర్డర్ చూసే అధికారికి సమాచారాన్ని అందించాలి. వెంటనే న్యాయ వ్యవస్థకు బాధ్యత వహించే అధికారులు తగిన చర్యలు చేపడతారు.

**అల్లరి మూకలపై చర్యలు**

➤ ఎవరైనా చట్టాన్ని ఉల్లఘించినా, నియమాలను పాటించకున్నా పోలింగ్ స్టేషన్ నుంచి పోలీసుల ద్వారా అటువంటి వారిని తొలగించే హక్కు

**క్రమశిక్షణ ఉల్లంఘిస్తే అరెస్టు**

ప్రజా ప్రాతినిధ్య చట్టం 1951 లోని 131 సెక్షన్ ప్రకారం చట్టాన్ని అమలు పరచాలి. ఎవరైనా క్రమశిక్షణా రాహిత్యంతో ప్రవర్తిస్తే వారిని అరెస్టు చేసి చట్టబద్ధమైన చర్యలు తీసుకునే అధికారం పోలీసులకుంటుంది. అవసరమైతే, క్రమశిక్షణను అమలు పరిచేందుకు పోలీసులు బలప్రయోగం చేయవచ్చు. అయితే బలప్రయోగం చేసే ముందు, నచ్చజెప్పటం, చర్చల వంటి చర్యల ద్వారా శాంతి నెలకొల్పే ప్రయత్నాలు చేయాలి. ఇవి విఫలమైతేనే బలప్రయోగం చేయాలి. మెగాఫోన్, లౌడ్‌స్పీకర్ల వాడకం ద్వారా పోలింగ్ స్టేషన్ పనికి ఇబ్బంది కలిగితే వాటి వాడకం ఆపేయాలి. లౌడ్ స్పీకర్లు ఎంత దూరంలో ఉండాలన్నది ప్రిసైడింగ్ ఆఫీసర్ విచక్షణను ఉపయోగించి నిర్ణయించాలి.

ప్రిసైడింగ్ ఆఫీసర్లకు రిప్రజెంటేషన్ ఆఫ్ పీపుల్ యాక్ట్ 1951 లోని 132వ సెక్షన్ ద్వారా లభిస్తుంది.

**ఎలక్షన్ అధికారులు విధుల్లో విఫలమైతే..**

రిప్రజెంటేషన్ ఆఫ్ ది పీపుల్ యాక్ట్ 1951, 134 సెక్షన్ ప్రకారం ప్రిసైడింగ్ ఆఫీసర్ కానీ పోలింగ్ ఆఫీసర్ కానీ తమ విధులను సక్రమంగా నిర్వహించడంలో విఫలమైతే అది చట్ట ప్రకారం నేరం అవుతుంది.

**ఆయుధాలు ధరించి వచ్చినా, సంచరించినా జైలుశిక్ష**

రిప్రజెంటేషన్ ఆఫ్ ది పీపుల్ యాక్ట్ 1951, 134బి సెక్షన్ ప్రకారం, రిటర్నింగ్ ఆఫీసర్, ప్రిసైడింగ్ ఆఫీసర్, పోలీసు ఆఫీసర్లు, శాంతి భద్రతలను కాపాడాల్సిన వారు తప్ప ఇతరులెవరూ ఆయుధాలతో పోలింగ్ స్టేషన్ పరిసర ప్రాంతాలకు ఆర్మ్‌ఏక్ట్ 1959 ప్రకారం రాకూడదు. ఎవరైనా ఈ నియమావళిని ఉల్లంఘిస్తే వారికి రెండేళ్ల జైలు శిక్ష, జరిమానా విధించటం జరుగుతుంది.

**ఫోన్ల వాడకం నిషేధం**

కమిషన్ నిబంధనల ప్రకారం సెల్‌ఫోన్లు, కార్డ్‌లెస్ ఫోన్లు, వైర్‌లెస్ సెట్లను పోలింగ్ స్టేషన్‌లలోనే కాదు, పోలింగ్‌స్టేషన్‌కు 100 మీటర్ల పరిధిలోకి తీసుకురాకూడదు.

**అక్రమంగా వాహనాల్లో ఓటర్లను తరలించరాదు**

➤ ఓటర్లను అక్రమంగా వాహనాల్లో పోలింగ్ స్టేషన్‌కు తీసుకువచ్చి..తీసుకెళ్లరాదు.దీనిని ఎవరైనా అతిక్రమిస్తే వారిపై రిప్రజెంటేషన్ ఆఫ్ పీపుల్ యాక్ట్ 1953, 133వ సెక్షన్ ప్రకారం చర్యలు తీసుకోవచ్చు. లేదా, అభ్యర్థికి వ్యతిరేకంగా ఎలక్షన్ పిటీషన్‌ను నమోదు చేయవచ్చని తెలపండి. అలాగే పోలింగ్ స్టేషన్ నుంచి ఓటింగ్ యంత్రాన్ని తొలగించడం నేరం

➤ ఎవరైనా పోలింగ్ స్టేషన్ నుంచి అనుమతి లేకుండా, అక్రమంగా ఓటింగ్ యంత్రాన్ని తొలగించాలని ప్రయత్నించినా, అలా ప్రయత్నించే వారికి సహాయం చేసినా చట్ట రీత్యా అది నేరం. అటువంటి వారికి ఒక సంవత్సరం జైలు శిక్ష, లేదా రూ.500 జరిమానా చెల్లించాల్సి ఉంటుంది.

### రేపు స్థానిక సెలవు

- జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.సృజన

కర్నూలు (సెంట్రల్): సార్వత్రిక ఎన్నికల పోలింగ్ సందర్భంగా ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ఈనెల 13న జిల్లా వ్యాప్తంగా స్థానిక సెలవు మంజూరు చేస్తున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.సృజన శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు పోలింగ్ నిర్వహణ తేదీ జిల్లా వ్యాప్తంగా అన్ని ప్రభుత్వ, ప్రైవేటు, స్థానిక సంస్థలు, కార్యాలయాలు, పరిశ్రమలకు లోకల్ హాలిడేగా ప్రకటించడమైనదని జిల్లా కలెక్టర్ తెలిపారు. అలాగే అన్ని పబ్లిక్, ప్రైవేటు, ఫర్మ్‌ల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సంస్థలు, బ్యాంకులకు కూడా స్థానిక సెలవును ప్రకటిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ విషయాలను సంబంధిత అధికారులు తు.చ. తప్పక అమలయ్యేలా చర్యలు చేపట్టి ఓటింగ్ ప్రక్రియను శాంతియుత, ప్రశాంత వాతావరణంలో సజావుగా జరిగేలా చూడాలని తెలిపారు.

**కార్మికులకు సెలవు**

కర్నూలు(అర్బన్): పోలింగ్ జరగనున్న మే 13వ తేదీన వాణిజ్య సంస్థలు, పరిశ్రమలు, దుకాణాల్లో పనిచేస్తున్న ఉద్యోగులు, కార్మికులు తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు వీలుగా సెలవు ప్రకటించినట్లు కార్మిక శాఖ ఉప కమిషనర్ కే వెంకటేశ్వర్లు శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఇందుకు సంబంధించి చీఫ్ ఇన్‌స్పెక్టర్ షాప్ అండ్ ఎస్టాబ్లిష్‌మెంట్ చట్టం మేరకు రాష్ట్ర కార్మిక శాఖ కమిషనర్ ఉత్తర్వులు జారీ చేశారన్నారు. ప్రజా ప్రాతినిధ్య చట్టం 1951 సెక్షన్ 135బీ(1) ప్రకారం సెలవు మంజూరు చేసినందున ఆయా సంస్థల్లో పనిచేస్తున్న ఉద్యోగులు, కార్మికుల వేతనాల్లో కోత విధించరాదని తెలిపారు. జిల్లాలోని పరిసర ప్రాంతాల్లో పనిచేస్తున్న కార్మికులు, ఉద్యోగులకు వారి ఓటు తెలంగాణ రాష్ట్రంలో నమోదై ఉంటే వారికి కూడా వేతనంతో కూడిన సెలవును మంజూరు చేయడం జరిగిందన్నారు. ప్రభుత్వ నిబంధనలను అతిక్రమించిన యజమానులు జరిమానాతో పాటు శిక్షకు గురి కావాల్సి వస్తుందన్నారు.

## రిసెప్షన్ సెంటర్ వద్ద పటిష్ట ఏర్పాట్లు

- జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ జి.సృజన

కర్నూలు (అర్బన్): రాయలసీమ యూనివర్సిటీలో ఏర్పాటు చేసిన రిసెప్షన్ సెంటర్ వద్ద పటిష్టమైన ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్/జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ జి.సృజన నోడల్ అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నోడల్ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రిసెప్షన్ సెంటర్‌లో సరిపడా కుర్చీలు, టేబుల్స్ ఉన్నాయో లేవో పరిశీలించుకోవాలన్నారు. పోలింగ్ పూర్తయిన తర్వాత వచ్చే ఈవీఎంలను నియోజకవర్గాల వారీగా స్ట్రాంగ్ రూమ్‌లకు చేర్చేందుకు గాను అవసరమైన హమాలీలను 13వ తేదీ సాయంత్రం 6 గంటల నుంచి అందుబాటులో ఉంచుకోవాలన్నారు. ప్రతి నియోజకవర్గానికి 50 మందికి హమాలీలను ఇస్తామని, వారికి ప్రత్యేక టీ షర్ట్స్ అందజేయాలని, అవసరాన్ని బట్టి ఇంకొంత మందిని గుర్తించి ఇంకొక బ్యాచ్‌గా తయారు చేసి ప్రత్యామ్నాయంగా ఉండేలా చూడాలని సివిల్ సప్లయిస్ డీఎం, కార్మిక శాఖ అధికారిని కలెక్టర్ ఆదేశించారు. ఇంజినీరింగ్ బ్లాక్‌కు హౌసింగ్ పీడీ, లైఫ్ సైన్సెస్ బ్లాక్స్‌కు మైనార్టీ అధికారి, లైబ్రరీ బ్లాక్‌కు మెప్మా పీడీని స్ట్రాంగ్ రూమ్ ఇన్‌చార్జిలుగా ఉంటూ వచ్చే ఈవీఎంలు అన్ని సరైన ప్రదేశంలో ఉంచారా లేదా? సరైన డాక్యుమెంటేషన్ ఉన్నాయా లేదా? సీల్ వేయాల్సిన చోట వేశారా లేదా అని పరిశీలిస్తూ ఆర్‌ఓలకు అవసరమైన సహాయ సహకారాలు అందజేయాలన్నారు. విద్యుత్ అంతరాయం ఉండకుండా చూడాలని విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు. కంట్రోల్ రూమ్‌లో ఒక టెక్నీషియన్ కూడా అందుబాటులో ఉండేలా చూడాలని సంబంధిత అధికారిని కలెక్టర్ ఆదేశించారు. రిసెప్షన్ సెంటర్‌కు వచ్చే బస్సులు మధ్యలో ఆగకుండా నేరుగా పార్కింగ్ దగ్గర నిలిచేలా చూడాలని ఆర్‌అండ్‌బీ ఎస్‌ఈ, అదనపు ఎస్పీని కలెక్టర్ ఆదేశించారు. జిల్లా ఎస్పీ జి.కృష్ణకాంత్ మాట్లాడుతూ ఎక్కడైతే మైక్రో అబ్జర్వర్, ప్రెసిడింగ్ ఆఫీసర్స్ ఉంటారో అక్కడ పాటించాల్సిన నియమ నిబంధనలను పోలీసు అధికారులకు తెలియజేస్తే అందుకు తగిన చర్యలు తీసుకుంటామన్నారు. రిసెప్షన్ సెంటర్ వద్ద సరిపడా విద్యుత్ ఉండేలా చూడాలన్నారు. వివిధ నియోజకవర్గాల నుంచి బస్సులు వస్తాయి కాబట్టి ఒక వేళ వర్షం పడి బురదలో బస్సు ఇరుక్కున్నా తీసేందుకు జేసీబీని కూడా అందుబాటులో ఉంచుకోవాలన్నారు. సమావేశంలో అదనపు ఎస్పీ నాగరాజు, ఆర్‌అండ్‌బీ ఎస్‌ఈ నాగరాజు, సీపీఓ హిమ ప్రభాకర్ రాజు, జిల్లాపరిషత్ సీఈఓ నాసరరెడ్డి, డీపీఓ నాగరాజు నాయుడు, సివిల్ సప్లయ్ డీఎం షర్మిల, డీఎస్‌ఓ మూర్తి, హౌసింగ్ పీడీ సిద్ధలింగమూర్తి, డ్వామా పీడీ అమర్నాథ్ రెడ్డి, డీటీసీ శ్రీధర్, ఎంప్లాయ్‌మెంట్ అధికారి దీప్తి, ఏపీఐఐసీ జడ్‌ఎం సోమశేఖర్ రెడ్డి, మెప్మా పీడీ నాగశివలీల, మైనార్టీ సంక్షేమ అధికారి సునిల్ ఖన్నా, టిడ్కో ఎస్‌ఈ రాజశేఖర్, ఆర్టీసీ అధికారి శ్రీనివాసులు, డీఈఓ శామ్యూల్ తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ జి.సృజన, జిల్లా ఎస్పీ కృష్ణకాంత్

## ముస్లింల మద్దతు వైఎస్సార్‌సీపీకే



ఏకగ్రీవంగా మద్దతు తెలుపుతున్న ఉలేమాలు

నంద్యాల టౌన్: ముస్లింలకు అన్ని విధాలుగా అండగా ఉంటున్న వైఎస్సార్‌సీపీని ఎన్నికల్లో గెలిపిద్దామని, ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మరోమారు ముఖ్యమంత్రిని చేసుకుందామని నంద్యాల పట్టణ ఉలేమాలు ఏకగ్రీవంగా ప్రకటించారు. శనివారం నంద్యాలలోని ఓ ఫంక్షన్ హాలులో ఉలేమాల ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మౌలానాలు ఖలీల్ అహ్మద్ షాబ్, షఫీ ఉల్లా, సలాం సాహెబ్ మాట్లాడుతూ.. మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు ముస్లిం సమాజం గురించి ఆలోచించకుండా బీజేపీతో జతకట్టి, ముస్లింలకు ఉన్న 4శాతం రిజర్వేషన్లను తీసేందుకు సిద్ధం అవుతున్నారన్నారు. దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరెడ్డి ముస్లింలకు 4శాతం రిజర్వేషన్ కల్పించారని, తద్వారా తమ పిల్లల భవిషత్తు బాగుపడిందన్నారు. ఎన్డీఏ కూటమి, చంద్రబాబు రిజర్వేషన్లు తీసివేస్తామని చెప్పడం వల్ల ముస్లిం సమాజానికి తీరని నష్టం కలుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ముస్లింల పక్షాన నిలిచారని తెలిపారు. రిజర్వేషన్లు తీసివేసే ప్రయత్నాలను అడ్డుకుంటానని, ముస్లింల వైపు ఉంటానని చెప్పారన్నారు. రాష్ట్రంలోని ముస్లింలు ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని కోరారు. కార్యక్రమంలో హఫీజ్, ఇంతియాజ్, అహ్మద్ మౌలానా రెహమాన్ సాహబ్, మౌలానా రఫీ సాహెబ్ పాల్గొన్నారు.

## వన్యప్రాణి మాంసం విక్రేతల అరెస్ట్

- ఒకరిని తప్పించారని పట్టుబడిన వారి బంధువుల ఆందోళన
- అటవీశాఖ అధికారుల జీపును అడ్డుకుని నిరసన



ఆందోళన వ్యక్తం చేస్తున్న బంధువులు



అటవీశాఖ అధికారుల అదుపులో నిందితులు

మహానంది: మహానంది సమీపంలోని నల్లమల అడవిలో ఇటీవల వన్యప్రాణి మాంసం తరలిస్తున్న ఐదుగురిని అటవీశాఖ అధికారులు శనివారం అరెస్ట్ చేశారు. వారిని కోర్టులో హాజరుపరచగా న్యాయమూర్తి రిమాండ్‌కు ఆదేశించారు. నిందితుల్లో మహానందికి చెందిన శ్రీకాంత్, గుంటన్న, బయ్యన్న, కార్తీక్, సిద్ధయ్య ఉన్నారు. మరో ముగ్గురి కోసం గాలిస్తున్నట్లు డీఆర్‌ఓ హైమావతి తెలిపారు. ఇదిలా ఉండగా తమను మాత్రమే అరెస్ట్ చేసి ఒకరిని వదిలేశారని, పట్టుబడిన వారు, వారి బంధువులు మహానందిలో ఆందోళనకు దిగారు. ఐదుగురిని తరలిస్తున్న అటవీశాఖ జీపును అడ్డుకుని నిరసన తెలిపారు. అటవీశాఖ అధికారులు, పట్టుబడిన వారి బంధువుల మధ్య ఉద్రిక్తత నెలకొంది. ఎఫ్‌ఆర్‌ఓ దినేష్‌కుమార్‌రెడ్డి, సిబ్బంది విచారణ చేశారు. నేరానికి పాల్పడినవారిని మాత్రమే పట్టుకున్నామని అధికారులు వివరణ ఇచ్చారు.

## అభివృద్ధికి ఓటు వేయండి

- సంక్షేమ పథకాలు కొనసాగాలంటే జగనన్నే సీఎం కావాలి
- వైఎస్సార్‌సీపీ జిల్లా జేసీఎస్ కో–ఆర్డినేటర్ తెర్నేకల్ సురేంద్రరెడ్డి



మాట్లాడుతున్న తెర్నేకల్ సురేంద్రరెడ్డి

దేవనకొండ: వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సారథ్యంలో జరుగుతున్న అభివృద్ధి కొనసాగాలంటే మరోసారి వైఎస్సార్‌సీపీకి ఓటు వేసి గెలిపించాలని ఆ పార్టీ జిల్లా జేసీఎస్ కో–ఆర్డినేటర్ తెర్నేకల్ సురేంద్రరెడ్డి పేర్కొన్నారు. శనివారం తెర్నేకల్ గ్రామంలోని ఆయన స్వగృహంలో విలేకరుల సమావేశం నిర్వహించి మాట్లాడారు. సీఎం జగనన్న అమ్మ ఒడి, విద్యాదీవెన, జగనన్న చేయూత, ఆసరా, కాపు నేస్తం, ఫీజు రీయింబర్స్‌మెంట్, ఆరోగ్యశ్రీ తదితర పథకాలను పేద, బడుగు, బలహీన వర్గాల దరికి చేర్చారన్నారు. సచివాలయ, వలంటరీ వ్యవస్థల ద్వారా ప్రజల ఇంటి వద్దకే ప్రభుత్వ సేవలను తీసుకెళ్లారన్నారు. 2019 ఎన్నికల ముందు ఇచ్చిన హామీల్లో 99 శాతానికి పైగా అమలు పరిచిన ఘనత జగనన్నకే దక్కిందన్నారు. టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు సూపర్ సిక్స్ పథకాలతో ప్రజలను మభ్య పెడుతున్నాడన్నారు. అబద్ధాల బాబును నమ్మొద్దని, ఆయనకు ఓటుతో బుద్ధి చెప్పాలని ప్రజలను కోరారు. ఈ ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి ఆలూరు అసెంబ్లీ అభ్యర్థి బి.విరూపాక్షిని, ఎంపీ అభ్యర్థి బీవై రామయ్యను అఖండ మెజార్టీతో గెలిపించాలని కోరారు. సమావేశంలో తెర్నేకల్ సర్పంచ్ అరుణ్‌కుమార్, నాయకులు ఉమాంబ, చాప ఈరన్న తదితరులు పాల్గొన్నారు.

### ట్రాక్టర్ ఢీకొని వ్యక్తి మృతి

చాగలమర్రి: ముత్యాలపాడు గ్రామానికి చెందిన ఖాదర్‌సాబ్‌గారి మాబాషా (46) శనివారం ట్రాక్టర్ ఢీకొని మృతి చెందాడు. ప్రతి రోజులాగే ఉదయం తన బంధువు మాబు షరీఫ్‌తో కలసి ఓ రైతు పొలానికి పనికి వెళ్లారు. కాగా మధ్యాహ్నం 12 గంటల సమయంలో రోడ్డు పక్కన నిలబడి ఉండగా ప్రమాదవశాత్తూ అటుగా వెళ్తున్న ట్రాక్టర్ ఢీకొనడంతో తీవ్రంగా గాయపడ్డాడు. చికిత్స నిమిత్తం స్థానిక కేరళా ఆసుపత్రికి తరలించగా వైద్యులు పరీక్షించి అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు ధ్రువీకరించారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని ఆళ్లగడ్డ ఆసుపత్రి మార్చురీకి తరలించారు. మృతుడు భార్య జమాల్‌బీ ఫిర్యాదు మేరకు ట్రాక్టర్ డ్రైవర్ సాల్మన్‌పై కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ రమణయ్య తెలిపారు.

## శుద్ధ జలాన్ని అందించి.. పల్లె దాహార్తి తీర్చి..

- బుగ్గానిపల్లె వద్ద ఏర్పాటు చేసిన పంప్‌హౌస్



నీటిని శుద్ధి చేస్తున్న దృశ్యం

డోన్: గత పాలకుల నిర్లక్ష్యంతో అభివృద్ధికి దూరమై.. మౌలిక వసతులు లేక డోన్ నియోజకవర్గ ప్రజలు సమస్యలతో మగ్గిపోయారు. తాగు నీటి వనరులు లేకపోవడంతో ఏటా వేసవిలో పల్లెల్లో తాగు నీటి ఎద్దడి ఏర్పడేది. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత నియోజకవర్గంలో తాగునీటి సమస్య పరిష్కరించేందుకు మంత్రి బుగ్గన ప్రతిష్టాత్మకంగా తీసుకున్నారు. గోరుకల్లు రిజర్వాయర్ నుంచి నియోజకవర్గంలోని ప్యాపిలి, డోన్, బేతంచెర్ల మండలాలకు సురక్షిత మంచినీటిని అందించేందుకు రూ.350 కోట్లతో వాటర్ గ్రిడ్ పథకాన్ని చేపట్టారు. ఇప్పటికే బేతంచెర్ల మండల పరిధిలోని అన్ని గ్రామాలకు గోరుకల్లు రిజర్వాయర్ ద్వారా నీటిని బుగ్గానిపల్లె పంప్‌హౌస్‌కు మళ్లించి అక్కడ శుద్ధిచేసిన తర్వాత ఇంటింటికి పంపిణీ చేస్తున్నారు. మరో రెండు నెలల్లో డోన్, ప్యాపిలి మండలాల్లోని అన్ని గ్రామాలతో పాటు పట్టణాలకు వాటర్‌గ్రిడ్ నుంచి శుద్ధజలం అందే అవకాశం ఉంది. ఇప్పటికే నంద్యాల వాటర్ స్కీంను పునరుద్ధరించి ప్యాపిలి మండలంలోని అనేక గ్రామాలకు మంచినీరు అందిస్తున్నారు. రాబోయే 30 ఏళ్ల పాటు నియోజకవర్గ ప్రజలకు ఎలాంటి మంచినీటి ఎద్దడి ఎదురుకాకుండా ఉండేందుకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి సహకారంతో ఆర్థిక మంత్రి బుగ్గన విశేష కృషి చేశారని చెప్పవచ్చు.



గోరుకల్లు రిజర్వాయర్ వద్ద నిర్మించిన ఇన్‌టెక్ వెల్




బుగ్గానిపల్లెలో నిర్మించిన జల శుద్ధి కేంద్రం





ఇన్‌టెక్ వెల్‌లో ఏర్పాటు చేసిన అధునాతన మోటార్లు

## ‘టీడీపీ దొంగ’ ప్లాన్

- సైక్లింగ్ పద్ధతిలో దొంగ ఓట్లకు స్కెచ్
- ఇంకు సిరాను తుడిపేందుకు ‘టిన్నర్’
- కాంట్రాక్టు వర్క్స్ బిల్లుల పేరుతో వారి ఖాతాలకు నగదు జమ
- కాంట్రాక్టర్ల చేతుల మీదుగా దొంగ ఓటర్లకు డబ్బు పంపిణీ
- కర్నూలులో కొనసాగుతున్న ప్రలోభాలు




అభ్యర్థికి చెందిన పరిశ్రమ, ఆస్పత్రి బ్యాంకు ఖాతాల నుంచి ఇతరుల అకౌంట్‌లోకి నగదు జమ చేసినట్లు వచ్చిన మెసేజ్‌లు

కర్నూలు: ఎన్నికల్లో ఎలాగైనా గెలవాలనే లక్ష్యంతో టీడీపీ అడ్డదారులు వెతుకుతోంది. ఓటరు తీర్పుకు కొన్ని గంటలే ఉండడంతో సమయం లేదు మిత్రమా.. పంపకాలను పూర్తి చేయండి.. దొంగ ఓట్లకు ప్లాన్ చేయండంటూ కర్నూలు టీడీపీ అభ్యర్థి వారి శ్రేణులను అలెర్ట్ చేస్తున్నాడు. గత అసెంబ్లీ ఎన్నికల్లో పడిన ఓట్ల ఆధారంగా పంపిణీ చేస్తూ ఓటర్లను ప్రసన్నం చేసుకునే పనిలో తండ్రీ కొడుకులు బిజీబిజీగా ఉంటున్నారు. పోల్ మేనేజ్‌మెంట్ పక్కాగా చేపట్టేందుకు ప్రణాళికలు సిద్ధం చేసుకుని గత ఎన్నికల్లో తనకు పోలైన ఓట్లు ఎన్ని? ఏ ప్రాంతంలో తగ్గాయో బేరీజు వేసుకుని అక్కడి ఓటర్లను ఆకట్టుకునేలా డబ్బుల పంపిణీ రెండో రోజు కూడా కొనసాగింది. ఎలా చేస్తే గెలుస్తాననే అంశాలపై కసరత్తు చేసి చివరి అంకం విజయవంతంగా పూర్తి చేసేందుకు శ్రేణులతో చర్చలు జరిపి ఓటు బ్యాంకును పదిలపరచుకునే విధంగా బీజేపీ నేత తెర వెనుక చక్రం తిప్పుతున్నారు. ప్రచారానికి తెర పడడంతో మిగిలిన ఒక్క రోజును సద్వినియోగం చేసుకునేలా అసలైన మంత్రాంగాన్ని నడిపిస్తున్నారు. అనుకూలమైన వార్డుల్లో పోలింగ్ శాతాన్ని పెంచేలా చూడడంతో పాటు వీలైనన్ని ఎక్కువ ఓట్లు తనకు పడేలా చూడాలని శ్రేణులకు ఆదేశాలు ఇస్తూ కొత్త ఓటర్లతో పాటు మహిళా ఓటర్లను సంపాదించేలా ఫ్యాక్టరీ ఉద్యోగులను వార్డుల వారీగా తిప్పుతున్నారు.

**చక్రం తిప్పుతున్న కాంట్రాక్టు డిపార్ట్‌మెంట్ హెచ్‌ఓడీ**

అభ్యర్థి ఫ్యాక్టరీలో కాంట్రాక్టు డిపార్ట్‌మెంట్‌లో హెచ్‌ఓడీగా వ్యవహరిస్తున్న ఓ ఉద్యోగి దొంగ ఓటర్లకు నగదు పంపిణీలో కీలకపాత్ర పోషిస్తున్నాడు. ఈయన కర్నూలులోనే నివాసముంటున్నాడు. అభ్యర్థికి చెందిన పరిశ్రమల్లో సుమారు 40 మందికి పైగా కాంట్రాక్టర్లు ఉన్నారు. మెకానికల్, ఎలక్ట్రికల్, ఇన్‌స్ట్రుమెంట్స్, కార్పెంటర్ తదితర విభాగాలకు చెందిన పనులను కూలీల ద్వారా ఆయా కాంట్రాక్టర్లు పనిచేస్తున్నారు. వారి కింద బిహార్, ఒడిస్సా, తెలంగాణ రాష్ట్రంతో పాటు పరిశ్రమలకు సమీప గ్రామాలకు చెందిన కూలీలు ఆయా కాంట్రాక్టర్ల కింద పని చేస్తున్నారు. వారందరినీ కర్నూలులో దొంగ ఓటర్లుగా నమోదు చేయించి కాంట్రాక్టు వర్క్స్ బిల్లుల పేరుతో వారి ఖాతాలకు నగదు జమ చేశారు. కాంట్రాక్టర్ల ద్వారా దొంగ ఓటర్లకు డబ్బు పంపిణీ పూర్తి చేశారు. గొందిపర్ల గ్రామానికి చెందిన ఓ టీడీపీ నాయకుడుతో పాటు కర్నూలు చిరంజీవి పార్కు దగ్గర నివాసముంటున్న మరో కాంట్రాక్టర్ ఖాతాల్లో దొంగ ఓటర్ల డబ్బులు ఆన్‌లైన్‌లో జమ చేసినట్లు అభ్యర్థి అనుచరులు చర్చించుకుంటున్నారు.

**అన్ని దారులూ అన్వేషిస్తూ...**

ఈ ఎన్నికల్లో ఎలాగైనా గెలవాలన్న లక్ష్యంతో టీడీపీ అభ్యర్థి అన్ని దారులు అన్వేషిస్తున్నారు. పోలింగ్ రోజు చేయాల్సిన కార్యక్రమాలపై దృష్టి సారించి బూత్ ఏజెంట్ల నియామకాన్ని పూర్తి చేసుకున్నాడు. పోలింగ్ సమయంలో అప్రమత్తంగా ఉండేలా చూస్తున్నారు. పోలింగ్ కేంద్రాలకు వెళ్లే మార్గంలో ఓటు అడిగేందుకు ప్రత్యేక బృందాలను కూడా ఏర్పాటు చేసుకున్నాడు. పోలింగ్ సరళిని గమనించేందుకు వార్డుల వారీగా బృందాలను ఏర్పాటు చేసుకుని పావులు కదుపుతున్నారు.

**సైక్లింగ్ పద్ధతిలో ఓటు వేయించేందుకు ప్రణాళిక**

దొంగ ఓటర్ల ద్వారా సైక్లింగ్ పద్ధతిలో ఓట్లు వేయించుకునేందుకు టీడీపీ అభ్యర్థి పక్కా ప్రణాళికను సిద్ధం చేసుకున్నారు. కర్నూలు తుంగభద్ర నది తీర కాలనీల్లో పరిశ్రమలో పనిచేసే ఉద్యోగులు ఎక్కువ మంది నివాసముంటున్నారు. సంకల్‌బాగ్‌తో పాటు ధర్మపేట, కొత్తపేట, బాలాజీ నగర్, సీతారాం నగర్ ప్రాంతాల్లో దొంగ ఓటర్లను నమోదు చేయించినట్లు అభ్యర్థి అనుచరులు చర్చించుకుంటున్నారు. ఆయా ప్రాంతాల్లో సైక్లింగ్ పద్ధతిలో ఒక్కొక్కరూ రెండు మూడు ఓట్లు వేసే విధంగా ప్రణాళిక రూపొందించినట్లు ఆ పార్టీ వర్గాల్లో చర్చ జరుగుతోంది. దొంగ ఓట్లను నిరోధించేందుకు ఓటరు చూపుడు వేలుకు పోలింగ్ సిబ్బంది ఇంకు సిరా పూస్తారు. అయితే దానిని తుడిపేసుకుని పలుమార్లు ఓటు వేసే విధంగా లిక్విడ్ తరహాలో ఉన్న టిన్నర్ సీసాలను దొంగ ఓటర్లకు తర్ఫీదునిచ్చి పోలింగ్‌లో పాల్గొనేందుకు సిద్ధం చేసినట్లు ఆయన అనుచరులు బహిరంగంగానే చర్చించుకుంటున్నారు. పోలింగ్ సమయంలో అప్రమత్తంగా ఉంటూ పోల్ మేనేజ్‌మెంట్ చేపట్టాలని అంతర్గత సమావేశంలో చర్చించినట్లు సమాచారం.